

2 లో..

## విద్యార్థులు బాగా చదివిఉన్నత స్థాయికి ఎదగాలి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు : 14


# అక్రమ దత్తత చట్టరీత్యా నేరం



### అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు బాలల భద్రత ఊ రక్షణ మరియు మత్తు పదార్థాలకు "నోచెప్పండి" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా చట్టబద్ధంగా...మిగతా 2లో

# సంక్షేమ వారోత్సవంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి



**నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్న "బాలల భద్రత రక్షణ మరియు మత్తు పదార్థాలకు నో చెప్పండి" సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం..మిగతా 2లో

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి

**హాలియా,ఏప్రిల్27(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలోని పలు కుటుంబాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా తోడ్పడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అనుముల మండల తహసిల్దార్ బి.చందర్ రావు,డి. ప్రసాద్ నాయక్,కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణ సాగర్, ఆంజనేయులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**తుంగతుర్తి,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. మృతురాలీ బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పున్నమ్మ (43) తన ఇంట్లో మోటర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరతలేదు

ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దు

జిల్లాలో ఏ బంకు లో "నో స్టాక్ బోర్డులు" పెట్టకూడదు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

8



# అక్రమ దత్తత చట్టరీత్యా నేరం

## విద్యార్థులు బాగా చదివిఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): విద్యార్థులు బాగా చదివిఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత ఒ రక్షణ మరియు "మత్తు పదార్థాలకు నో చెప్పండి"అనే





అంశంపై ఈ నెల 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని శిశు సంరక్షణ సంస్థల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ (సీసీఐస్)ల్లో ఆశ్రయం పొందుతున్న 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు, హెల్త్ కార్డులు, ఆధార్ కార్డులు, సేవింగ్ బ్యాంక్ ఖాతా పుస్తకాలను జిల్లా కలెక్టర్ బాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు సంరక్షణ సంస్థల్లో అందిస్తున్న సౌకర్యాలను బాలలు సద్వినియోగం చేసుకొని బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గులాబీ ఆవిర్భావ వేడుకలు... బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిజ్ఞ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రం మరియు పట్టణంలో గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం అసాధ్యంగా భావించిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని ఆయన అన్నారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిందన్నారు. అనంతరం పార్టీ నాయకులు జెండా ఆవిష్కరించి, భవిష్యత్తులో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్ రెడ్డి, కౌన్సిలర్ బత్క లింగస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాలనర్సింహ, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, గునిగంటి మల్లేష్ గౌడ్, తంతరపల్లి వెంకటేష్, చేరాల నర్సింహ, సీత శ్రవణ్, ఉపేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







## అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని తెలిపారు.
మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాలరక్ష భవన్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి, నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు. జిల్లాలో దత్తతపై అవగాహన పెంచేందుకు కలెక్టరేట్‌తో పాటు, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చిట్యాల, నాగార్జునసాగర్, చండూరు వంటి పట్టణాల్లో జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో దత్తతపై ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, చారుమతి చైల్డ్ కేర్ సంస్థ నిర్వాహకులు నాగసేనారెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలసదనం మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వారం పైన పేర్కొన్న అంశంపై వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయిలో ఈ కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.



ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, జిల్లా అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ , బాలల పరిరక్షణ కమిటీ, పోలీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి విద్యార్థులకు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ వారంలో మత్తు పదార్థాల డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ఆదేశించారు. వచ్చే నెల నుండి పూర్తిస్థాయిలో అన్ని శాఖలు ఫైళ్లను ఈ- ఆఫీస్ ద్వారానే పంపించాలని చెప్పారు. జనగణన లో భాగంగా ప్రతి ఒక్కరు స్వీయ జన గణనను వెంటనే పూర్తి చేయాలని ,ఈ విషయం పై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28న జిల్లాకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ రానున్నందున జిల్లా అధికారులందరూ వారి వారి కార్యాలయాలకు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, రిజిస్టర్లు అన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తయిన చోట గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన పిర్యాదులన్నీ తక్షణమే పరిష్కరించాలని, ఈ అంశానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పుడి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు జీవో జారీ చేసినందున జిల్లాలో బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా శాఖల వారీగా ఖాళీలను ఈ నెల 30లోగా జిల్లా క్రీడలు, మరియు యువజన సర్వీసుల శాఖ అధికారికి పంపించాలని



ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటనకు సంబంధించిన టూర్ డైరీ లను శనివారంలోగా సమర్పించాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం (58) ఫిర్యాదులు, ఇతర శాఖలకు (39 )ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లాకు నూతనంగా కేటాయించిన ట్రైనీ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):




భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మర్రిగూడ మండల వ్యాప్తంగా సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు.శివన్నగూడలో ఆ పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరణ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ 27 ఏప్రిల్,2001 పార్టీ ఆవిర్భావించి నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే దిక్సూచిలా నిలిచిందంటే అది బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం వల్లే సాధ్యమైంది.పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ ను కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలోనే ప్రజలను ఆగం ఆగం చేసిందని,విమర్శించారు,మళ్లీ ఆంధ్ర నాయకుల కనుసనల్లో తెలంగాణను ఉంచే ప్రయత్నం చేస్తుందన్నారు.2029 ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడ మాజీ ఎంపిటిసి లోడే యాదయ్య,శివన్నగూడ ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య,బండి యాదయ్య,శ్రీనివాస్ రెడ్డి, దేప శిశుపాల్ రెడ్డి,బండి నర్సింహా,పాపచారి, మాజీ ఉప సర్పంచ్ సంకబుడ్డి మమత నర్సింహా,కాటం వెంకటయ్య,ఆకారపు సంజీవ,మల్లం ఆంజనేయులు, నున్నగోపుల గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కౌన్సిలర్ సుమయ్య తబస్సుం



భువనగిరి,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని స్థానిక,31వ వార్డు,పహాడి నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వారు ప్రతిష్టా త్మకంగా, చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకమును సద్విని యోగం చేసుకున్నలబ్ధిదారుల యొక్క ఇంటి గృహ,ప్రశేశంలో ముఖ్య అతిధిగా కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ హాజరయ్యి లబ్దిదారుల కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకముల వల్ల ఇండ్లు లేని నిరు పేద ప్రజలకు ఇంటి నిర్మాణము అనేది జీవిత కాలం,కలగానే ఉందని అట్టి కలను నిజం చేస్తూ లబ్ధిదారు ఒక్కరికి రూ.5,00,000/-లు మంజూరు చేయుచున్న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు.అదే విధంగా లబ్ధిదారులకు ఎంపిక చేసి సత్వరమే డబ్బులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి లబ్ధిదారుల తరఫున వార్డు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.ఈకార్యక్రమం లో డి.సి.సి.ప్రధాన కార్యదర్శి యం.డి. మజహార్ డి.సి.సి. కార్యదర్శి,ఆబేద్ అలి హౌజింగ్ శాఖ సహాయక ఇంజనీర్,రాజేశఖర్ వార్డు అధికారి,కె.కుమార్ వార్డు పెద్దలు,సంతోష్ నాయక్ అనుష,అన్వరున్నిసా,అక్రం ఎజాస్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి తన నివాసంలో పార్టీ జెండాను ఎగరవేశారు.పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# స్థానిక సమస్యలపై ప్రభుత్వ వైఫల్యం: సిపిఎం ధర్నా




ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ 27: (ప్రజా జ్యోతి)

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ఆరోపించారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం డీటీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నిరాశపరిచిందన్నారు. గ్రామాల్లో రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, సమిష్టి భవనాల వంటి సమస్యలతో పాటు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రుణమాఫీ, రైతుబంధు, ఉచిత విద్యుత్ వంటి హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. మండల కేంద్రంలో పది సంవత్సరాల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు నివసించడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు, రాత్రివేళల్లో పాముల సంచారం వంటి సమస్యలతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం, అధికారులు ఈ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, నాయకులు చంద్రయ్య, పద్మ, మంజుల, పరశురాములు, యాదయ్య, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చెత్త వేస్తే రూ.ఐదువేలు జరిమానా

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,ఏప్రిల్27(ప్రజా జ్యోతి)

రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ చెత్త వ్యర్థాలు వేస్తే వ్యాపారులకు రూ.5 వేలు జరిమానా కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం) పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినప్పుడు పట్టణ వ్యాపారులు తడి పొడి చెత్తను వేరు వేరుగా ఇవ్వాలని బహిరంగా ప్రదేశాలలో చెత్త వేయవద్దని సూచించారు. వ్యాపారస్తులు ఏప్రిల్ 30 తేదీ లోపు మీ వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను విక్రయించి మే 1 తేదీ నుండి హాలియా పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చి నిషేధాన్ని అమలు చేయాలని తెలిపారు. ఉల్లంఘనలకు పాల్పడితే రూ.5 వేలు జరిమానా లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్లు మున్సిపల్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,పిల్లి ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్,వర్కాల శేఖర్ రెడ్డి,వ్యాపార సంస్థల అధ్యక్షులు,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శశి కుమార్, పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

**ఆలేరు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించరూ. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బురాన్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ యాదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, జిల్లా నాయకులు స్థిరబోయిన నర్సింగ్ యాదవ్, లక్ష్మీనారాయణ,



చంద్రం, వెంకటేష్, బుచ్చిరెడ్డి ,వెంకటేష్ ,మధు ,మల్లేష్ ,మధు, ప్రశాంత్ ,నాగరాజు ,పరశురాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# మఠంపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మఠంపల్లి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమంలోనూ, రాష్ట్రం ఏర్పడ్డాక పాలనలోనూ, ప్రస్తుతం ప్రతిపక్షంగాను కీలక పాత్ర వహిస్తూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో తనదైన ముద్ర వేసుకుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇరిగేల వెంకటరెడ్డి, మండల యువ నాయకులు పరాశరం అయ్యప్ప, మండల నాయకులు హఫీజ్ ఖాన్, భద్రంరాజు రామారావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్, మఠంపల్లి



గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ టీక్యా నాయక్,రంగా నాయక్, మెగ్యా నాయక్, నరసయ్య మల్లేష్ సీతారామయ్య, జానీ, షేక్ రహీం, కుమ్మరికుంట్ల గోపి మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# మఠంపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మఠంపల్లి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమంలోనూ, రాష్ట్రం ఏర్పడ్డాక పాలనలోనూ, ప్రస్తుతం ప్రతిపక్షంగాను కీలక పాత్ర వహిస్తూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో తనదైన ముద్ర వేసుకుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇరిగేల వెంకటరెడ్డి, మండల యువ నాయకులు పరాశరం అయ్యప్ప,





మండల నాయకులు హఫీజ్ ఖాన్, భద్రంరాజు రామారావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్, మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ టీక్యా నాయక్,రంగా నాయక్, మెగ్యా నాయక్, నరసయ్య మల్లేష్ సీతారామయ్య, జానీ, షేక్ రహీం, కుమ్మరికుంట్ల గోపి మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# - నందికొండ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**నాగార్జున సాగర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా ముగిసింది మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో చైర్ పర్సన్ మానస స్వర్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పాల్గొన్నారు, అనంతరం ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు,మొత్తం 8 మంది సభ్యులు దరఖాస్తు చేసుకోగా,కౌన్సిల్ సభ్యులందరి మద్దతుతో తుమ్మలపల్లి కోటి రెడ్డి,ప్రత్యేక అనుభవం కలిగిన పురుషుల కేటగిరీ. నిమ్మల ఇందిర ప్రత్యేక అనుభవం కలిగిన మహిళా కేటగిరీ. మొహమ్మద్ ముజీబ్ మైనారిటీ పురుషుల కేటగిరీ. షైనీ మేలీన మళ్ళ మైనారిటీ మహిళా కేటగిరీ,కోటాలో చేతులు ఎత్తే విధానం ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఎన్నికైన నలుగురు సభ్యులతో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు

అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్,మానస స్వర్ణ,వైస్ చైర్మన్ గొడవర్తి రాజా ప్రసాద్ కౌన్సిలర్లు కలిసి నూతన కో-ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,పగడాల నాగరాజు,మంద గౌతమి రఘువీర్, పాయార్డు బాబురావు,ఆంగోతు చందులల్,మైలపల్లి జానకి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అవమానం

**నార్కట్ పల్లి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి)**

: భారత రాజ్యాంగ నిర్మాత: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని నార్కట్ పల్లి తహసిల్దార్ కార్యాలయంలో



అధికారులు నిర్లక్ష్యంగా మూలకు పడవేయడంపై ఆసరా




స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు మేడి హరికృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తంతో మూలకు పడవేయడం పై అధికారుల నిర్లక్ష్యమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహనీయుల విగ్రహాలు లేదా చిత్రపటాలను గౌరవంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కానీ తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన అంబేద్కర్ను, ఆయన ఆశయాలను అవమానించడమే అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, అంబేద్కర్ చిత్రపటాన్ని తగిన రీతిలో ఏర్పాటు చేయడంతో పాటు సముచిత గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రభుత్వ కార్యాలయంలోనే మహనీయుల చిత్రపటాలకు కనీస గౌరవం దక్కకపోవడం శోచ నియమని పేర్కొన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన రాజ్యాంగ కర్త ఫోటోను గౌరవప్రదమైన దుమ్ము ధూళి ప్రదేశంలో పడవేయడం సరికాదన్నారు. ఈ సంఘటనపై తాసిల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు తో మాట్లాడగా.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటం విషయంలో జరిగిన పొరపాటున సరిదిద్దుతూ.. చిత్ర పటాన్ని సగౌరవంగా యధా స్థానంలో ఏర్పాటు చేశారు.



# ఎరువుల డీలర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆలేరు మండలం సంపూర్ణ బంద్




**ఆలేరు, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ఎరువుల డీలర్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం ఆలేరు మండల కేంద్రంలో ఎరువుల దుకాణాల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎరువుల వ్యాపారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మరియు ప్రభుత్వం, కంపెనీల మొండి వైఖరిని నిరసిస్తూ డీలర్లందరూ స్వచ్ఛందంగా తమ షాపులను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీపీ అప్పయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్



**మఠంపల్లి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తిరుమల శెట్టి అప్పయ్య దశదిన కార్యక్రమానికిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ హాజరై వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంచి సీనియర్ నాయకుడు కోల్పోయిందని అన్నారు. వారి వెంట మండల పిఏసిఎస్ చైర్మన్ జవాజి రామచంద్ర యాదవ్ ,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్ , రఘునాథపాలెం సర్పంచ్ మాగం నరసింహ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ రవీందర్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జోజి , మాలోతు బుజ్జి భీముడు నాయక్ ఎక్స్ సర్పంచ్, ఎక్స్ ఎంపీటీసీ మేడి సామెల్ , వార్డు నెంబర్ నాయుడు నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తలకు అండగా.

**కోదాడ రూరల్, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి)**

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు, ఆయన సొంత గ్రామం నల్లబండ గూడెం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు,వికలాంగులకు, నూతన వస్త్రాలు అందజేశాం



ు.అనంతరం కవిత రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని పేర్కొన్నారు.పుట్టినరోజు వేడుకలు స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్న "బాలల భద్రత రక్షణ మరియు మత్తు పదార్థాలకు నో చెప్పండి" సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ





అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వారం పైన పేర్కొన్న అంశంపై వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయిలో ఈ కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, జిల్లా అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ , బాలల పరిరక్షణ కమిటీ, పోలీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి విద్యార్థులకు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ వారంలో మత్తు పదార్థాల డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ఆదేశించారు. వచ్చే నెల నుండి పూర్తిస్థాయిలో అన్ని శాఖలు ఫైళ్లను ఈ- ఆఫీస్ ద్వారానే పంపించాలని చెప్పారు. జనగణన లో భాగంగా ప్రతి ఒక్కరు స్వీయ జన గణనను వెంటనే పూర్తి చేయాలని ,ఈ విషయం పై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28న జిల్లాకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం





కమిషన్ రానున్నందున జిల్లా అధికారులందరూ వారి వారి కార్యాలయాలకు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, రిజిస్టర్లు అన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తయిన చోట గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన పిర్యాదులన్నీ తక్షణమే పరిష్కరించాలని, ఈ అంశానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పుడి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు జీవో జారీ చేసినందున జిల్లాలో బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా శాఖల వారీగా ఖాళీలను ఈ నెల 30లోగా జిల్లా క్రీడలు, మరియు యువజన సర్వీసుల శాఖ అధికారికి పంపించాలని ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటనకు సంబంధించిన టూర్ డైరీ లను శనివారంలోగా సమర్పించాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం (58) ఫిర్యాదులు, ఇతర శాఖలకు (39 )ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లాకు నూతనంగా కేటాయించిన ట్రైనీ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**కోదాడ రూరల్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**

గోమాతను భారత జాతీయ జంతువుగా గుర్తించాలని కోరుతూ శ్రీ హరిహర పీఠం నిర్వాహకులు, వేదమూర్తులు ఇనుపకుతికెల నరసింహమూర్తి శర్మ సోమవారం కోదాడ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారతీయ సంస్కృతిలో గోమాతకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందని,ఆవును భూమాతతో సమానంగా పూజించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు.?గోరక్షణ అనేది కేవలం ఒక జంతువును కాపాడటం మాత్రమే కాదని,అది వ్యవసాయ రక్షణ, ప్రజల ఆరోగ్య రక్షణ మరియు సనాతన ధర్మ రక్షణతో ముడిపడి ఉందని ఆయన వివరించారు.దేశ గౌరవాన్ని చాటిచెప్పేలా గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించి,గోసంపదను సంరక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.సమాజంలో గోవు పట్ల చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ శారదాంబ గోశాల ప్రతినిధులు, స్థానికలు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోత్కూరు, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):**

కెసిఆర్ నాయకత్వంలో ఏప్రిల్ 27 ,2001 సంవత్సరంలో ఆవిర్భవించిన తెరాస పార్టీ 26వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మోత్కూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను బిఆర్ఎస్ జండా సోమవారం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మెగారెడ్డి , కొనతం యాకుబ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, కౌన్సిలర్ నల్ల మధు,రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సొమ్మల్లు, డివిఎంఎస్ జిల్లా సభ్యులు దాసరి తిరుమలేష్ ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు పానుగల్ల విష్ణు, మంచె గోవర్ధన్ , దబ్బటి శైలజ, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, నాయకులు , అన్నందాసు విద్యాసాగర్ , చేతరాశి వెంకన్న, చొల్లేటి నరేష్, బోడిగే శ్రీను , యశ్వంత్ చారి, దబ్బటి రమేష్, నల్ల ప్రభాకర్, మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను,



జంగా సతీష్, పురుగుల రమేష్, బందెల శ్రీను, కురెల్ల రమేష్, దాసరి నరేష్, బుర్ర వెంకన్న, కూరెల్ల నాగరాజు, చెడిపల్లి ఆనందు, చుక్క అశోక్, పొన్నెబోయిన మచ్చగిరి, జంగా శివ, కురెళ్ళ సైదులు, వర్రే రాములు ,జటంగి పరశరాములు, జగిలపురం ఉప్పలయ్య, దాసరి నవీన్, మర్రి ఆనందం, గంగుల రాములు, తాటి లక్ష్మణ్ , కూరెళ్ళ సురేష్, ఉప్పల రమేష్, కొమ్ము సైదులు,దాసరి ఎలందర్, కందుకూరి అజయ్, అవిశెట్టి మల్లయ్య, కూరెళ్ళ సతీష్, పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డ్ ప్రదర్శనలో హాలియా పట్టణ చిన్నారులు

**హాలియా,ఏప్రిల్27(ప్రజా జ్యోతి)**




హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ టైటిల్ కరాటే డిస్ ప్లే ప్రదర్శన విభాగంలో కోచ్ తంగెళ్ల సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో శిక్షణ పొందిన బొల్లి గౌర్ల.కృతిక యాదవ్,జి.యోగీశ్వర్, ఏ.ప్రణవి,టి కార్తీక,జి.రిక్షిత,సిహెచ్.దీపాలి,ఎం. సాయి యశ్వంత్, జి.కార్తికేయ,వి. సహస్ర,షేక్.మెహరున్నీసా,పి. నాగచైతన్య లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరల్డ్ రికార్డ్ సాధించినారు.ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ గిన్నిస్ రికార్డులో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక,మహారాష్ట్ర కు చెందిన పలువురు కరాటే విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కనబరిచి వరల్డ్ రికార్డ్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఎరువుల దుకాణాలు బంద్

**మోత్కూరు, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వాలు, ఎరువుల కంపెనీలు అనుసరిస్తున్న విధానాలతో ఎరువుల షాపుల యజమానులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోత్కూరులో ఎరువుల షాపులు సోమవారం బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల యజమానుల సంఘం మోత్కూరు మండల అధ్యక్షుడు గునుగంటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అనంతల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్సాని నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి కావాలని ఎందుకు కలలు కంటుందో ప్రజలకు తెలపాలి

**మోత్కూరు, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి కావాలనే కలలు ఎందుకు కంటుందో తెలంగాణ ప్రజానీకానికి తెలపాలని టీపీసీసీ నాయకులు పర్రెపాటి యుగేందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కర్కోటకుడు అనడం సమంజసం కాదన్నారు. కవితను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. కుటుంబంలో జరిగిన భేదాభిప్రాయాలను ఆసరాగా చేసుకుని ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్న కవిత కలలు నెరవేరబోవనీ యుగేందర్ ఎద్దేవా చేశారు.



# తుంగతుర్తి లో ఎరువుల దుకాణాల బంద్ సంపూర్ణం




**తుంగతుర్తి, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):**

ఎరువుల దుకాణ ల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఎరువుల షాపుల డీలర్లు సంపూర్ణ బందు పాటించి దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా డివిజన్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్, సీడ్స్ అసోసియేట్ అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి మాట్లాడుతూ... ఎరువుల బస్తాలు దూర ప్రాంతం రైల్వే స్టేషన్ ల నుండి తెచ్చుకోవడం వల్ల ట్రాన్స్ పోర్ట్ చార్జిలు డీలర్లకు భారంగా మారిందని అన్నారు. ట్రాన్స్ పోర్ట్ ఖర్చుల వలన ఎరువులు ఎమ్మార్పీ దరకు అమ్మితే నష్టాలు వస్తున్నాయని చెప్పారు. కాబట్టి దుకాణాల వద్దకు ప్రభుత్వం ఎరువుల బస్తాలను సరఫరా చేయాలని (ఎఫ్ ఒ ఎల్ ) డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎరువుల కంపెనీలు లింక్ ఉత్పత్తులను సరఫరా చేయటం వల్ల అవి అమ్ముడుగాక పోవడం వల్ల స్టాక్ పెరిగి డీలర్లు ఐదు నుంచి పది లక్షల వరకు నష్టపోతున్నారని తెలిపారు. కాబట్టి ఎరువులను దుకాణల వద్ద డెలివరీ చేయాలని అలాగే ఈ లింకు ఉత్పత్తుల్ని బంద్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బందుకు సహకరించిన రైతులకు, దుకాణ యజమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ మండల అధ్యక్షుడు నిమ్మల వేణు, కార్యదర్శి బొల్లం సైదులు డీలర్లు సామ వెంకన్న, బండారు నాగన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడి మల్కాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలకల గోపయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రారంభమైన ఉద్యమ పార్టీ, ప్రారంభంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ వెనక్కి తగ్గలేదన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిందని తెలిపారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 100కు పైగా స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు మధిర



సత్యనారాయణరెడ్డి, రామ ప్రభాకర్, సోమా వెంకటేశ్వర్లు, పొల్లా ఆది, తోట బ్రహ్మం, చిలకల పుల్లయ్య, చిలకల వెంకటేశ్వర్లు, బండారు శైలజ, బండారు సుబ్బారావు, పోల్నెడి ఆచేశ్వరావు, గందరపు వెంకటరమణ, చింతరెడ్డి సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

– మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్



హాలియా,ఏప్రిల్27(ప్రజా జ్యోతి)

నిరుపేదలందరికీ విడుతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ తెలిపారు.సోమవారం హాలియా పట్టణంలోని ఒకటవ వార్డులో లింగంపల్లి శ్రీరంగ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి తో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన నిరుపేదలందరికీ విడుతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతుందని తెలిపారు.ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డు మంజూరు చేసి సన్న బియ్యం అందిస్తున్నామని వివరించారు.కార్యక్రమంలో రఘుమా రెడ్డి,సుధీర్ రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయ చారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం

మల్లేపల్లి,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):

కొండమల్లేపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి వారికి పాలకేంద్రం నుంచి సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డ్ వరకు భజనలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన సభలో స్వామి వారు మాట్లాడుతూ హిందువుల ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ఐకమత్యంతోనే ముందుకు వెళ్లగలమని, విభజనల వల్ల బలహీనత వస్తుందని అన్నారు. యువతకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని, భగవద్గీత, రామాయణం వంటి గ్రంథాలపై చైతన్యం పెంచాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న కొన్ని పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని, కుటుంబ విలువలు, సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువత మొబైల్ ప్రభావానికి లోనవకుండా, సనాతన సంప్రదాయాల వైపు దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంటా తిరుమల్, ఈటకాల సింధూర, రామావత్ నాగేశ్వరరావు, చిత్తరంజన్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్, సర్పంచ్ యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతకు డీజిల్ సెగ.. బంకు యజమానుల 'నిలువు దోపిడీ'!

**లారీ యజమానులతో కుమ్మక్కై నల్లబజారుకు ఇంధనం?**

**పాత ఖాతాల పేరుతో రైతులకు మొండిచేయి**

**కోదాడ నియోజకవర్గంలో పరాకాష్టకు చేరిన డీజిల్ కొరత**

**వరికోత మిషన్లు ఆగిపోయి రైతన్న విలవిల..**

**పట్టించుకోని యంత్రాంగం**






**కోదాడ రూరల్, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి) :**

రాష్ట్రంలో డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్న మాటలు కోదాడ నియోజకవర్గంలో నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి.క్షేత్రస్థాయిలో డీజిల్ కొరత రైతాంగాన్ని వణికిస్తుంటే, ఇదే అదనుగా కొన్ని బంకుల యజమానులు అక్రమాలకు తెరలేపారు. సామాన్య రైతులకు డీజిల్ లేదని చెబుతూనే, తెరవెనుక లారీ యజమానులతో కుమ్మక్కై ఇంధనాన్ని దారి మళ్లిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రైతులకు దక్కని ఇంధనం ?నియోజకవర్గవ్యాప్తంగా డీజిల్ కోసం రైతులు క్యూలైన్లలో గంటల తరబడి నిలబడుతుంటే, బంకు యజమానులు మాత్రం తమకు నచ్చిన వారికే ఇంధనాన్ని కట్టబెడుతున్నారు. ముఖ్యంగా లారీ యజమానులు, పాత ఖాతాదారులు, మరియు తమ వద్ద పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన ధనవంతులకే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య రైతులను బంకుల నుంచి వెళ్లగొడుతున్నారు. "స్టాక్ అయిపోయింది" అని బోర్డులు పెట్టి, రాత్రికి రాత్రే లారీలకు, పెద్ద వాహనాలకు డీజిల్ నింపుతున్నారని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**?స్తంభించిన వరికోతలు – ఆందోళనలో అన్నదాత**

?ప్రస్తుతం కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వేల రూపాయలు అద్దె చెల్లించి తెచ్చుకున్న వరికోత మిషన్లు డీజిల్ లేక పొలాల్లోనే మూలకు పడ్డాయి. ఒకవైపు ఆకాశం మేఘావృతమై వర్షం సూచనలు కనిపిస్తుంటే, మరోవైపు చేతికొచ్చిన పంటను కాపాడుకోలేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. "బంకుల వద్దకు వెళ్తే పాత ఖాతాలు ఉన్నవారికే పోస్తున్నాం.. కొత్తవారికి లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?యజమానుల ఇష్టారాజ్యం,పర్యవేక్షణ కరువు

బంకుల్లో ఎంత నిల్వ ఉంది? రైతులకు ఎంత సరఫరా చేస్తున్నారు? అనే అంశాలను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న బంకు యజమానులు, లారీ ఓనర్లతో కుమ్మక్కై డీజిల్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, దీనివల్ల సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**కలెక్టర్ల పర్యవేక్షణే మార్గం – ప్రజల డిమాండ్**

?కోదాడ నియోజకవర్గంలోని ఈ తీవ్రమైన ఇంధన కొరతపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని స్థానిక ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి నియోజకవర్గానికి అదనపు లోడ్‌లు వచ్చేలా చూడాలని కోరుతున్నారు. బంకుల్లో ఉన్న స్టాక్‌ను నల్లబజారుకు తరలించకుండా, కేవలం వ్యవసాయ అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చేలా రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం పర్యవేక్షించాలని డిమాండ్ వినిపిస్తోంది.

**డీజిల్ కొరతతో రైతాంగానికి ఇక్కట్లు**

డీజిల్ కొరత వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఓవైపు మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉన్నదని ఆరోపించారు. రాష్ట్రంలోని కొన్ని బంకుల వద్ద స్టాక్ లేదని బోర్డులు పెట్టి ఉన్నాయని తెలిపారు. చాలా బంకుల వద్ద ఉదయం నుంచే ట్రాక్టర్లు, వరికోత మిషన్‌ల కొరకని రైతులు క్యాన్లతో భారీ క్యూలైన్లలో గంటల తరబడి నిలబడినా ఇంధనం దొరకక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగానికి ఇబ్బంది లేకుండా కలెక్టర్ల పర్యవేక్షణలో అన్ని బంకులలో డీజిల్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం..

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని సంస్థాన్ నారాయణపురం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్రి నరసింహ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి హర్షద్వానాలు ప్రకటించారు. ఈ సందర్భంగా నర్రి నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఆవేశంగా ఉన్నారని వివరించారు. నాట్లు వేయాల్సిన సమయంలో ఇవ్వాల్సిన రైతు బంధు డబ్బులను దాన్యం అమ్ముకునే సమయంలోనూ ఇవ్వడం లేదని విమర్శించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని పెట్టి ఎదురుచూస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంకణాలగూడెం, కొత్తగూడెం, లింగంవారి గూడెం గ్రామాల సర్పంచులు పాలెం వీరేష్ గౌడ్, చెరుకుపల్లి బీరయ్య, కత్తుల జ్యోతి వాసుబాబు, పోతులాపురం ఉపసర్పంచ్ పొట్ట నరసింహ, రామాలయం అధ్యక్షుడు వడ్డేపల్లి రాములు సాగర్, మాజీ ఎంపీటీసీ డోటి జంగయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, జనగామ ఎదుటి తిరుమలేష్, పుట్టపాక అధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, రైతు సంఘం అధ్యక్షుడు జెక్కిడి ఆదిరెడ్డి, నాయకులు పానుబోతు తరుణ్ నాయక్, చింతకింది ఉషమ్మ, మెగావత్ జగన్, షకీలా మెట్ల ప్రభాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, జింకల ఫకీరు, రావు ఎల్లయ్య, గడ్డం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరతలేదు

## ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దు

## జిల్లాలో ఏ బంకు లో "నో స్టాక్ బోర్డులు" పెట్టకూడదు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని ఆయన కోరారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కి ఎలాంటి కొరతలేదని, అవసరమైన స్టాక్స్ ఉన్నాయని చెప్పారు. సోమవారం అయన తన ఛాంబర్ లో పౌరసరఫరాల అధికారులు, పెట్రోల్, డీజిల్ కంపెనీల సరఫరాదారులు, బంకుల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. అందువలన ఎవరు ఆందోళన చెంది ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనవద్దని చెప్పారు. సరిపడినంత పెట్రోల్, డీజిల్ ఉన్నందున జిల్లాలో ఏ బంకు లో "నో స్టాక్ బోర్డులు" పెట్టకూడదని చెప్పారు. అలాగే పెట్రోల్, డీజిల్ బంకుల యజమానులు అడ్వాన్స్ ఇండెంట్ పంపించాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేయాలన్నారు. పౌర సరఫరాల అధికారులు ప్రతిరోజు పెట్రోల్ బంకులను తిరిగి పరిస్థితులను సమీక్షించాలని, ప్రజలు భయంతో ఎక్కువ మొత్తంలో ఆయిల్ కొనుగోలు చేయడాన్ని తగ్గించాలని చెప్పారు. ప్రత్యేకించి క్యాన్లలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుకు అనుమతించవద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పనులకు సంబంధించి సరిపోయినంత కనీస స్టాక్ ను పెట్రోల్ బంకులు డీజిల్ బంకులలో ఉంచాలని సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున వరి కోతలు, అలాగే ధాన్యం తీసుకు వెళ్లే లారీలు, ట్రాక్టర్లు, పౌరసరఫరాల చౌక ధర దుకాణాల పంపిణీ వాహనాలు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఎవరైనా హార్వెస్టర్ల కోసం డీజిల్ కు వస్తే సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా వివరాలను కనుక్కొని పెట్రోల్, డీజిల్ ను ఇవ్వాలని చెప్పారు. ప్రతి రోజు పెట్రోల్, డీజిల్ సరఫరాలను సమీక్షించేందుకు వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ఆపరేషన్స్ లో పాల్గొనే వాహనాలు, బంకులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటికి పెట్రోల్, డీజిల్ అందే విధంగా డిఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్లు చూడాలన్నారు. ఎక్కడైనా అడ్వాన్స్ ఇండెంట్ పెట్టి 24 గంటలు గడిచినప్పటికీ ఆయిల్ వాహనం రానట్లయితే తక్షణమే వివరాలను కనుక్కొని ఆ వెహికల్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా పెద్ద సంఖ్యలో వాహనాలు పెట్రోల్, డీజిల్ కోసం నిలిచి ఉండడాన్ని గమనిస్తే తక్షణమే వివరాలు సేకరించి అందుకు గల కారణాలను విశ్లేషించాలన్నారు. రెవిన్ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్టీవో లావణ్య, డీఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల డిఎం రామ్ పతి నాయక్ ,డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఆయిల్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఎరమాద శ్రీనివాస్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ ఎన్నిక

## అధ్యక్షుడిగా పోలోజు శ్రీనివాస చారి

చౌటుప్పల్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్



మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, దేప రాజు, మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్ సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అధ్యక్షుడిగా పోలోజు శ్రీనివాస చారి ఎంపిక కాగా, ఉపాధ్యక్షుడిగా కానుగు మధు, ప్రధాన కార్యదర్శిగా దేప నరేష్, కోశాధికారిగా కైరం కొండ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా ఎండి ఖదీర్, ప్రచార కార్యదర్శిగా ఎండి అజం ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ... ఎమ్మెల్యే నాయకత్వంలో వార్డు అభివృద్ధి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# బస్తాకు మూడు నాలుగు కిలోల తరుగు తీస్తున్నారు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బస్తాకు మూడు నాలుగు కిలోల తరుగు తీసి రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నారని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి విమర్శించారు. రైతులకు తరుగు పేరుతో జరిగే నష్టాన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి విమర్శించారు. సోమ వారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ఎక్కువ నష్టం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తరుగు తీయకుండా అధిక తూకం వేయకుండా రైతులకు న్యాయం జరిగేలా తూకాలు వేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని



కొనుగోలు కేంద్రాలలో పోసి ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. అడపాదడపా కొనుగోలు చేస్తే రైతుల ధాన్యం ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. మిల్లర్లతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. మే డే ఉత్సవాలను కార్మికులు ఐక్యంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నార్కట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి అవమానం - భీమ్ ఆర్మీ తీవ్ర ఖండన

నార్కట్ పల్లి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి):

భారతరాజ్యాంగ నిర్మాత భారతరత్నా డా, బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని నార్కట్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో అధికారులు నిర్లక్ష్యంగా మూలకు పడేయడం విషయాన్ని తెలుసుకున్న భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు లివడ్డేపల్లి నాగరాజు ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఘటనపై చర్చించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ గారి వల్లే మీరు ఉద్యగాలు చేస్తున్నారు.ఆయనే లేకుంటే మీకు ఈ ఉద్యగాలు వచ్చేవి కావని చిత్ర పటానికి జరిగిన అవమానం పై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మండల వ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు కార్యక్రమాలు చేపడతాం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పెరమళ్ళ రవి ఎస్.కె జానీ, బాజ భాను తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

## పట్టణ ప్రాంతాల్లో కూడా రైతులకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి


## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## మండల స్థాయి వ్యవసాయ అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్

నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




అన్నారు. సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల స్థాయి వ్యవసాయ అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ఇంటింటికి తిరిగి నమోదు చేయించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా రైతులకు



అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్‌కు మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాగా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ డేటాబేస్ (అగ్రీ స్టాక్)లో రైతుల వివరాలను నమోదు చేసే ప్రక్రియ ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం ఌ రైతు సంక్షేమ శాఖతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నమోదు కోసం ఆధార్ నంబర్, భూమి వివరాలు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ పొలం పాస్ పుస్తకం ఉంటే సరిపోతుంది. రైతు వేదికలో ఏఈఓ ద్వారా ఉచితంగా నమోదు చేస్తారు. మీ సేవ కేంద్రంలో రూ. 15 మాత్రమే తీసుకొని నమోదు చేస్తారు. దీనివల్ల కేంద్ర ఌ రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి సులభం అవడమే కాకుండా, పంటల బీమా సదుపాయం రుణాలు, సబ్సిడీలు త్వరగా పొందే అవకాశం ఉంటుంది. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్స్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్, ఏ డి ఏ లు ఏవోలు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# రాజాపేట జడ్పీ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి దాండియా ఆడుతున్న టీచర్ పాట్రిసీయా

రాజాపేట, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి )మండల కేంద్రంలోని పీఎంశ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా పెరుమళ్ళ పాట్రిసీయా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తుంది. ఇటీవల పాఠశాలలో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులతో కలసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఇట్టి కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు పాట్రిసీయా సైతం విద్యార్థులతో కలిసి దాండియా ఆట ఆడారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చదువుతోపాటు ఆటపాటలతో చైతన్య పరుస్తూ ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ చదువు పట్ల ఆసక్తి పెంపొందిస్తుంది. విద్యార్థులతో కలిసి అద్భుతంగా దాండియా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోవడంతో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# ముక్తాపూర్‌కు మళ్లీ మొండి చెయ్యి -- కో-ఆప్షన్‌లో చేదు అనుభవం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికల అనంతరం కొత్త పాలకవర్గం ఏర్పడిన నేపథ్యంలో జరుగనున్న కో–ఆప్షన్ ఎన్నికల్లో ముక్తాపూర్ గ్రామానికి మరోసారి నిరాశే మిగిలింది. గ్రామ ప్రజలు, నాయకుల్లో నెలకొన్న ఆశలు మరోసారి నెరవేరకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ముక్తాపూర్‌కు చెందిన సీనియర్ నాయకుడు దారెడ్డి మల్లారెడ్డికి కో–ఆప్షన్ అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, రాజకీయ పరిణామాల కారణంగా అది అమలుకాలేదు. ఆ సమయంలో గ్రామ ప్రజల్లో నెలకొన్న ఆశలు నెమ్మదిగా నిరాశగా మారాయి. ఇక తాజాగా జరుగనున్న కో–ఆప్షన్ ఎన్నికల్లో కూడా ముక్తాపూర్‌కు చెందిన బండారు ప్రకాష్ రెడ్డి నామినేషన్‌ను వెనక్కి తీసుకునే పరిస్థితి ఏర్పడింది. అనంతరం ఆయనపై పార్టీ సస్పెన్షన్ వేటు పడటంతో గ్రామానికి ప్రాతినిధ్యం దక్కే అవకాశం పూర్తిగా కోల్పోయింది. దీంతో ముక్తాపూర్ గ్రామ ప్రజల్లో "మా ఊరికి ఎప్పుడూ న్యాయం జరగదా?" అనే భావన వ్యక్తమవుతోంది. ప్రతి ఎన్నికలోనూ ఆశలు పెట్టుకుని చివరికి భంగపాటు ఎదురవుతుండటంతో గ్రామంలో నిరాశ, ఆవేదన నెలకొంది. స్థానికులు తమ గ్రామానికి రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం దక్కాలని కోరుతున్నారు.

# రాజాపేట లో జండా ఆవిష్కరణ చేస్తున్న తిరుమలేష్.

రాజాపేట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )టిఆర్ఎస్ పార్టీ ప్రజల ప్రాంత సమస్యల కోసం పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పార్టీగా నిలిచిపోయిందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం భిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో సంబరాలు రాజాపేట లో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన జరిగింది. మండలంలోని గ్రామ గ్రామాన పతాకావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది. మండల కేంద్రంలో పార్టీ దిమ్మె దగ్గర జెండాను మండల అధ్యక్షుడు తిరుమలేష్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం రాబందుల రాజ్యం నడుస్తుందని, అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు బాల లక్ష్మి మాట్లాడుతూ కేసీఆర్



పార్టీ ఒక చిన్న మొక్కగా మొదలై ప్రస్తుతం పెద్దవృక్షంగా మారిందని కేసీఆర్ సారథ్యంలో అన్ని వర్గాల వారు అన్ని రంగాల వారు సంతోషంగా ఉండేవారు కానీ, ప్రస్తుతం దుర్మార్గం పాలన అందిస్తూ అని రంగాల వాళ్ళని విస్మరించి తెలంగాణ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గొపగాని బాలమణి యాదగిరి గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, కూతురు లింగం, జలసాధన సమితి మండల కన్వీనర్ , బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్,, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, పాల్గొన్నారు.

# కుర్రారం లో కాటమయ్య విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ.....

**రాజాపేట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి**

)రాజపేట మండలం కుర్రారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ భూమి పూజ సోమవారం కాటమయ్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు వద్దు: ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ హెచ్చరిక

కొండమల్లేపల్లి,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్ తల్లిదండ్రులకు సూచించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా కొన్ని పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని, వాటిలో కొన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్నాయని తెలిపారు. అలాంటి పాఠశాలల్లో పిల్లలను చేర్పించడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ డిగ్రీ కళాశాల భవనంలో "సర్వేపల్లి రాధాకృష్ణన్ (ఎస్పీఆర్)" పేరుతో ప్రారంభమవుతున్న పాఠశాలకు ఇప్పటివరకు ప్రభుత్వ గుర్తింపు లేదని తెలిపారు. ఆ పాఠశాల గుర్తింపుపై హైకోర్టు స్టే ఉన్నదని వివరించారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తొందరపడి తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పించవద్దని సూచించారు. లేకపోతే భవిష్యత్తులో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# రాజాపేట లో వాసవి మాత జయంతి వేడుకలు.......

రాజాపేట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు





చంద్రశేఖర్, ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాజాపేట లోని ఆర్యవైశ్య మహిళలు ఏకరూప దుస్తులను ధరించి శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటం వద్ద సామూహిక అమ్మవారి స్తోత్ర నామాల పారాయణం చేశారు. అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అర్చన చేశారు. అమ్మవారి ముందు దీపాలు వెలిగించారు. మంగళ హారతులతో భక్తి పాటలు పాడుతూ అమ్మవారిని కొలిచారు. వివిధ పుష్పాలతో, పచ్చని ఆకులతో ప్రత్యేకంగా అలంకరణ చేసి వివిధ ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, సామూహిక అల్పాహార వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట లోని ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహంగా ఆనందంగా సాగింది.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కోదాడ రూరల్, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి పార్టీ జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు బిఆర్ఎస్ జెండా ఎప్పుడు అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచుతుందని ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేసిన పరిస్థితి లేదని అన్నారు.రాబోయే రోజులలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ను ఎమ్మెల్యేగా గెలిపించి కోదాడ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా బలమైన స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మహిళా సంఘాల కుటుంబాల్లో ఉన్న ఎంబీఏ, బీటెక్ చదివిన యువతకు ఈ వ్యాపారాలలో ఉపాధి కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): మహిళలను కోటీశ్వరులు చేయడంలో భాగంగా జిల్లాలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేస్తూ, మహిళలను ఆర్థికంగా బలమైన స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి.



చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, మైనారిటీ కాలేజీ, యంగ్ ఇండియా స్కూల్ వంటి విద్యాసంస్థలు ఉండటం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అందువల్ల అదే ప్రాంగణంలో మార్కెట్, మినీ సూపర్ మార్కెట్, కాఫీ షాప్, స్టేషనరీ దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ స్థాయి నాణ్యమైన సరుకులను తెచ్చి, వినియోగదారులకు మంచి సేవలు అందించేలా వ్యాపారాలను అభివృద్ధి చేయాలని, ఈ సంస్థలను పూర్తిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనే నిర్వహించాలని సూచించారు. మహిళా సంఘాల కుటుంబాల్లో ఉన్న ఎంబీఏ, బీటెక్ చదివిన యువతకు ఈ వ్యాపారాలలో ఉపాధి కల్పించాలని కూడా పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సుమారు 18 మంది సిబ్బంది అవసరం ఉంటుందని, వారికి తగిన శిక్షణ ఇచ్చి జిల్లా సమాఖ్య ద్వారా మహిళలను నియమించాలని తెలిపారు. అదేవిధంగా,






ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహిళా భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సంఘాలు పరస్పరం చర్చించుకుని వ్యాపారాలపై నిర్ణయాలు తీసుకొని, ప్రభుత్వ మద్దతుతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళ సమైక్య మేనేజర్ అనిత, డిపిఎం వీరయ్య, ఏపీఎం శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి సరిత, కోశాధికారి సునీత హాజరయ్యారు.

# ఉపాధి హామీ కూలీల హాజరు ఆన్లైన్లో నమోదు: ఏపీవో

**నాంపల్లి, ఏప్రిల్,27(ప్రజా జ్యోతి):**

ఉపాధి హామీ కూలీల ఆన్లైన్ హాజరు నమోదు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని నాంపల్లి ఏపీఓ గుంటుక వెంకటేశం వెల్లడించారు. గత ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు మరో వారం రోజుల్లో కూలీల ఖాతాలో జమవుతాయని అన్నారు. ప్రస్తుతం ఏప్రిల్ 2026 లో ఉపాధి హామీ కూలీలు పనికి 2200 వస్తున్నారని,దినసరి కూలీ రూ.300 నుంచి 307 వరకు వస్తుందన్నారు. ఉదయం 6 గంటలకు పనికి వెళ్లిన కూలీల హాజరు ఆన్లైన్లో ఫీల్డ్ అసిస్టెంట్ మొబైల్ ద్వారా నమోదు చేస్తున్నారు. పనికి ఆలస్యంగా వచ్చిన కూలీల హాజరు ఆన్లైన్లో నమోదు కావడానికి సాంకేతిక కారణాలతో ఒకరు, ఇద్దరికీ ఆన్లైన్లో హాజరు సమస్య ఎదురవుతున్నట్లు, తమ దృష్టికి వచ్చినప్పుడు పని ప్రదేశానికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి, ప్రథమ చికిత్స, నీడ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సెన్సెస్ శిక్షణ కార్యక్రమం పరిశీలించిన అధికారులు

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సెన్సెస్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం తహసిల్దార్ నరేందర్, మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని స్పష్టంగా అవగాహన చేసుకుని గ్రామాలలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షణాధికారి కట్టబడిన శ్రీనివాస్ యాదవ్, ఆర్.ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలసదనం పిల్లలకు ధృవీకరణ పత్రాల పంపిణీ

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):ప్రజా పాలన -- ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ బాలసదనం మరియు అనాధాశ్రమాలు (సి సి ఐ)లో నివసిస్తున్న అనాధ మరియు సంరక్షణ అవసరమున్న పిల్లలకు



ధృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా పిల్లలందరికీ వారి వారి సంబంధిత ముఖ్య ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి,వారి అవసరాలు,సమస్యలను తెలుసుకున్నారు.పిల్లలకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాలని సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించారు.పిల్లల భవిష్యత్ విద్య,ఉపాధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికి ఈ ధృవీకరణ పత్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.అనాధ మరియు సంరక్షణ అవసరమున్న పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు అని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,జిల్లా సంక్షేమ అధికారి శ్రీ నర్సింహారావు,డి సి పి ఓ రవికుమార్,బాల సంక్షేమ సమితి ౘైర్మన్ బి.రమణ రావు,మరియు సభ్యులు పి.బిక్షం, జి.ధనమ్మ,డీసీపీయు పిఓలు జి.విద్యాసాగర్, మీరా,చిల్డ్రన్ హోమ్స్ సిబ్బంది కవిత,సఫియా,ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత డైరీ ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

హైదరాబాద్‌లోని చేనేత కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఉదయం తెలంగాణ చేనేత డైరీని అధికారికంగా విడుదల చేశారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఈ డైరీని ఆవిష్కరించారు. భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన సంఘమిత్ర పబ్లికేషన్ ఎడిటర్ తడక యాదగిరి రూపొందించి ప్రచురించిన ఈ తెలంగాణ చేనేత డైరీ ఆవిష్కరణ కార్యక్రమం చేనేత రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య, వీవర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ అరుణ్ కుమార్, హెచ్.కె. చారి, చేనేత నాయకులు భారత లవ కుమార్, జెడి. వెంకటేశ్వరరావు, జెడి ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



# ఖబర్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి స్థాయి తెలుసుకుని మాట్లాడు

**వార్డు మెంబర్ గా గెలవలేని నీవు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శించడమా**

**వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలి**

**విలేకరుల సమావేశంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్**

**పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి)**

:వార్డ్ మెంబర్ గా గెలవలేని బిఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి రాష్ట్ర స్థాయి వేదికలో రాష్ట్ర నీటిపారుదల పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని విమర్శించదాన్నీ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.సోమవారం స్థానిక సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.హుజూర్నగర్ కు చెందిన పిల్లుట్ల రఘు అనే వ్యక్తి టిఆర్ఎస్ లో చేరుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై దుర్మార్గంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుందన్నారు.ఆయన సొంత గ్రామం అనంతరంలో 12 వార్డులకు 9 వార్డులను కాంగ్రెస్ గెలుచుకుందని సర్పంచ్ మామిడి శోభ 474 మెజార్టీతో గెలిచిందని,అలాగే శాసనసభ ఎన్నికల్లో,ఎంపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మెజార్టీ వచ్చిందన్నారు.గ్రామంలో ఏమి చేయలేక ఒక ముఠాగా ఏర్పడి దోచుకున్న చరిత్ర ఒంటెద్దు నరసింహారెడ్డిది అన్నారు.ముఖ్యమంత్రి మంత్రులపై అర్థరహిత విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు.ఆయనకు దమ్ముంటే కాంగ్రెస్ ఏ వార్డులోనైనా రాజీనామా చేస్తుందని తిరిగి ఆ వార్డులో పోటీ చేసి గెలవాలని అన్నారు.రియల్ ఎస్టేట్ ,కాంట్రాక్టులు చేసి సంపాదించింది నిజం కాదా చెరువు లో ఉన్న మీ భూమికి ఎన్వోసీ ఇవ్వకుంటే అధికారిని ట్రాన్స్ఫర్ చేయించిన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు.స్థాయిని గుర్తుంచుకొని మాట్లాడాలని లేనిపోని విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈడ్చి రోడ్డుకు కొడతారని హెచ్చరించారు.మాజీ మంత్రి ఆర్ డి ఆర్ అవినీతి రహితంగా పనిచేశారని ఆయన వారసుడిగా తాను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అవినీతి మచ్చలేని అనేక అభివృద్ధి పనులను గమనిస్తున్నానన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గం 200 కోట్లతో నిర్మిస్తున్న 2160 ఇండ్లు కంటికి కనిపించట్లేదా,ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్లను అభివృద్ధి చేయడం కూడా దుర్మార్గమా అని అన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేని మీరు దుర్మార్గులని ఇప్పటికైనా అబద్ధపు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన విమర్శలను తాము వదిలేది లేదని ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టు నోటీసులు కూడా అందిస్తామన్నారు.ఒంటెద్దు నరసింహారెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో ఒంటెద్దు నరసింహారెడ్డి పై ఫిర్యాదు చేశారు.

## ఇంధనం కోసం ఇబ్బందులు... పట్టణ కేంద్రంలో వాహనదారుల తిప్పలు

భూదాన్ పోచంపల్లి, ఎప్రిల్ 27 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం సాయంత్రం భారీగా వాహనదారుల రద్దీ ఏర్పడింది. పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో ఇంధనం “నో స్టాక్”గా ఉండటంతో వాహనదారులు ఒక్కసారిగా ఈ బంక్‌కు చేరుకోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. దీంతో బంక్ వద్ద వాహనాల క్యూలు గంటకు పైగా పొడవుగా కొనసాగి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు పక్కన ట్రాఫిక్ కూడా కొంతసేపు మందగించింది. ఇంధనం కోసం వేచి ఉన్న వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు.



# పెట్రోల్ బంక్ల ల వద్ద బారులు తీరిన వాహనదారులు

## -ఇంధనం కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు

నిడమానూరు, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్, డీజల్ కోసం వాహనదారులు తీరారు.అదేవిధంగా నిడమానూరు మండలంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో ఇంధనం కోసం వాహనదారులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిడమానూరు , త్రిపురారం ,అనుముల, తిరుమలగిరి (సాగర్ )మండలంలోని పెట్రోల్, డీజల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా నిడమనూరు,హాలియ తిరుమలగిరి (సాగర్),పెద్దవూర,త్రిపురారం మండలంలోని పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పెట్రోల్ బంక్ లో వద్ద కిలోమీటర్ల పొడవునా వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి. ఇంధనం కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు పెట్రోల్ బంక్ల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కొన్ని చోట్ల మాత్రం పరిమితంగా ఇంధనం అందిస్తున్నారు.నిడమానూరు బంకుల్లో మోటార్ సైకిళ్లకు ,ఫోర్ వీలర్లకు షరతులు లేకుండా పెట్రోల్, డీజల్ పోస్తున్నట్లు సమాచారం. దీంతో వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేతివాటం చూపించి అధిక ధరలకు ఇంధనం అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం స్పందన కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పెట్రోల్, డీజల్ పోస్తున్నట్లు సమాచారం. దీంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేతి వాటం చూపించి అధిక ధరలకు ఇంధనం అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం స్పందన కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఇండియ్ ఆయిల్ పెట్రోల్ బంక్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు రంగంలోకి దిగారు. భారీ క్యూల వల్ల రోడ్లపై రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పెట్రోల్ బంక్ యాజమాన్యాలు తెలిపిన ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఇంధన నిల్వలు మరో మూడు నుంచి నాలుగు గంటలకే సరిపోతాయని చెబుతున్నారు. దీంతో వినియోగదారుల్లో మరింత ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో అన్న సందేహం ప్రజలను కలవరపెడుతోంది. మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలోని ఇంధన కొరత సమస్య త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

కోసమెరుపుః అసలే....ఇరాన్ అమెరికా యుద్ధం జరుగుతోంది...ఇదిలా ఉంటే.... అనుముల మండలంలోని అల్వాల అడ్డరోడ్డులోని పెట్రోల్ బంక్ లో డీజిల్, ప్రెట్రోల్ లేకపోవడం వల్లన బంక్ ఎదురుగా చెట్టు కింద ప్లీడర్ లా....ఓ బుడ్డోడు టేబుల్ వేసి...టేబుల్ మీద లీటర్ బాటిల్లో పెట్రోల్, డీజిల్ నింపి... లీటర్ పెట్రోల్ రూ.130-150ధరలకు డీజీల్ లీటర్ రూ120లకు విక్రయిస్తున్నాడు.అదేవిధంగా అటుగా వెళుతున్న వాహనదారులు, ప్రయాణికులు పలువురు బుడ్డోడిని చూసి అవాక్ అయ్యారు.



# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేవరకొండ,పి.ఏ. పల్లి మండలం, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని పి.ఏ. పల్లి మండలం, అజ్మాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులకు, గ్రామ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ అజ్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఇరగదిండ్ల గోవర్ధన్, యాదవ సంఘం అధ్యక్షుడు పంగ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణ, అఖిల్,వార్డు సభ్యులు ఇరగదిండ్ల భాగ్యమ్మ,వస్కుల శ్రీను, సైదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఇరగదిండ్ల అచ్చయ్య, సాయిలు, ఎల్లయ్య, వస్కుల వెంకటయ్య, శ్రీనయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, బుడగ వెంకటయ్య, జజల శ్రీనయ్య , బొడ్డుపల్లి వెంకన్న మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లా పంపిణ



**దేవరకొండ, గుడిపల్లి మండల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుడిపల్లి మండల కేంద్రంలో గుడిపల్లి గ్రామ సర్పంచి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం, సామాజిక సేవా దృక్పథంతో పలు కార్యక్రమాలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. ఎండల తీవ్రత దృష్ట్యా, అక్కడ పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ సామాన్య ప్రజల చెంతకు చేరి, వారికి చిన్నపాటి సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

